BCINEET
OTT DISTRIBUTION RELEASE


# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 121 | గురువారం | 14-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కె | ఫోన్ : 7337375938



## నాలుగేళ్ల బంధానికి గుడ్ బై


బాలీవుడ్ గ్లామర్ బ్యూటీ మౌనీ రాయ్ ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఒకవైపు వరుస ప్రాజెక్టులతో కెరీర్‌లో దూసుకుపోతున్న ఈ అమ్మడు, మరోవైపు తన వైవాహిక బంధం ముగిసిపోతుందనే పుకార్లతో వార్తల్లో నిలుస్తున్నారు. 2022 జనవరిలో గోవా వేదికగా తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీ రాయ్ ఎంతో అట్టహాసంగా పెళ్లి చేసుకున్నారు. అయితే, వీరి నాలుగేళ్ల బంధానికి ఇప్పుడు బ్రేక్ పడబోతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి ప్రధాన కారణం.. వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడమే. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే మౌనీ, గత కొద్ది కాలంగా భర్తతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేయడం లేదు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సూరజ్ తన ఇన్‌స్టా ఖాతా నుండి వారి పెళ్లి ఫోటోలను కూడా డిలీట్ చేశారు.

ఈ పరిణామాలన్నీ చూస్తుంటే వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయనే వార్తలకు బలం చేకూరుతోంది. ఇప్పటివరకు ఈ విడాకుల రూమర్లపై వీరిద్దరూ స్పందించకపోవడం గమనార్హం. వ్యక్తిగత జీవితంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, మౌనీ రాయ్ తన ప్రొఫెషనల్ లైఫ్‌పై ఫుల్ ఫోకస్ పెడుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'లో మౌనీ రాయ్ ఒక స్పెషల్ సాంగ్ చేస్తున్నట్లు సమాచారం. వశిష్ట దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మౌనీ తన డ్యాన్స్‌తో వెండితెరపై మెరుపులు మెరిపించబోతోంది. మెగాస్టార్‌తో కలిసి ఆమె వేసే స్టెప్పులు ఈ చిత్రానికే హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర బృందం భావిస్తోంది. మొత్తానికి, మౌనీ రాయ్ ఒకవైపు విడాకుల వార్తలతో అభిమానులను ఆందోళనలో పడేస్తుంటే, మరోవైపు క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## జులై నుండి సెట్ పైకి

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన ఇప్పుడు.. మల్టీస్టారర్ చిత్రాన్ని అనౌన్స్‌చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటికే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. కీర్తీ సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ అప్డేట్ వచ్చింది. వచ్చే ఏడాది సంక్రాంతి టార్గెట్‌గా తెరకెక్కబోతున్న ఈ సినిమా షూటింగ్ జులై నుంచి మొదలు కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. ఇక ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ విషయంలో కూడా వార్తలు రాగా.. జీవీ ప్రకాష్ కుమార్ ఫైనల్ అయ్యారు. నవంబర్, లేదా డిసెంబర్ కల్లా టోటల్ షూట్ కంప్లీట్ చేసి 2027 సంక్రాంతికి విడుదల చేయనున్నారు' అని ఓ పోస్ట్ వైరల్‌గా మారింది.






## అర్ధరాత్రి నుంచే సంబరాలు!

జూనియర్ ఎన్టీఆర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నందమూరి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన జూనియర్ ఎన్టీఆర్, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిన జూనియర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మాస్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఇలాంటి నేపథ్యంలో ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న మూవీపై క్రేజీ అప్డేట్ వచ్చింది.

ఈ నెల 20వ తేదీన జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు ఉంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేసింది. అయితే 19వ తేదీన అర్ధరాత్రి విడుదల చేయనున్నట్లు మరో న్యూస్ వైరల్ గా మారింది. ఈ గ్లింప్స్ మూడు నిమిషాల పాటు ఉంటుందని టాలీవుడ్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. అయితే ఈ గ్లింప్స్ లో జూనియర్ ఎన్టీఆర్ ను చూపిస్తారా? లేక ఏదైనా మ్యాజిక్ చేస్తారా? అనేది చూడాలి. కాగా ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ అనుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేయనున్నారు.

## అలంటి వాటికి ఇంకా దూరం..?



అగ్రనటి సమంత రూత్‌ప్రభు రూట్ మార్చారు. ఇన్నాళ్లూ స్టార్ హీరోల పక్కన ఆడిపాడి, స్టార్ హీరోయిన్ అనిపించుకున్న సామ్.. ఇకనుంచి ఆ తరహా సినిమాలు చేయకూడదని నిశ్చయించారట. కథానాయిక ప్రధానంగా ఆమె నటించిన యూ-టర్న్, ఓ బేబీ సినిమాలు బాగా ఆడాయి. త్వరలో 'మా ఇంటి బంగారం' అంటూ మరో లేడీ ఓరియెంటెడ్ కథతో ఆమె రాబోతున్నది.

ఇక నుంచి ఇలాగే కేవలం మహిళా ప్రధాన కథల్లోనే నటించాలని, నటిగా తన ప్రతిభని నిరూపించుకునే అవకాశం ఇలాంటి సినిమాల ద్వారానే ఉంటుందని, స్టార్ హీరోల ప్రాజెక్టుల్లో నటించి, పాటలకే పరిమితం కాలేనని సామ్ భావిస్తున్నారట.

సమంత లాంటి స్టార్.. సోలో సినిమాలు చేసి హిట్లు కొడితే, అది తోటి హీరోయిన్లకు స్ఫూర్తి దాయకమే. కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా కొత్తకథలు వచ్చే అవకాశం కూడా ఉంది. త్వరలో రానున్న 'మా ఇంటి బంగారం' సినిమా ఓ సామాన్య మహిళ ఎదుర్కొనే సవాళ్లు, ఆమె సాధించే విజయాల నేపథ్యంలో ఉంటుందట.

## సత్య - యోగి బాబు నవ్వుల బాంబ్



ప్రెజెంట్ డే టాలీవుడ్, కోలీవుడ్ కామెడీ కింగ్స్ ఇద్దరు ఒకేసారి తెరపై కనిపిస్తే ఆ కిక్కే వేరు! టాలీవుడ్‌లో తనదైన పంచులతో సెపరేట్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న 'సత్య', కోలీవుడ్ స్టార్ కమెడియన్ 'యోగి బాబు' ప్రధాన పాత్రల్లో ఓ క్రేజీ ఎంటర్‌టైనర్ పట్టాలెక్కింది. నాగశౌర్య 'రంగబలి' సినిమాతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు పవన్ బసంశెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నయవాయు చిత్రాలు, డ్రీమ్ మూవీ మేకర్స్ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం.1గా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను.. నాగార్జున రెడ్డితో కలిసి డైరెక్టర్ పవన్ బసంశెట్టి స్వయంగా నిర్మిస్తుండటం విశేషం.

హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఈ సినిమా లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ముహూర్తపు షాట్‌కు డైరెక్టర్ కిషోర్ తిరుమల క్లాప్ కొట్టగా, మహేష్ బాబు పి. కెమెరా స్విచ్ ఆన్ చేశారు. యంగ్ డైరెక్టర్లు యధువంశీ, సందీప్ రాజ్ మేకర్స్‌కు స్క్రిప్ట్‌ను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం, సత్య -- యోగి బాబులపై కీలక సన్నివేశాల చిత్రీకరణతో నేడు రెగ్యులర్ షూటింగ్‌ను సైతం స్టార్ట్ చేసేశారు. తన ఫస్ట్ మూవీ 'రంగబలి'లో సత్య కామెడీ ట్రాక్‌తో హైలైట్ చేసిన పవన్ బసంశెట్టి.. ఈసారి సత్య, యోగి బాబుల అద్భుతమైన కామెడీ టైమింగ్‌ను ఫుల్‌గా వాడుకునేలా అదిరిపోయే క్యారెక్టర్స్ డిజైన్ చేశారట. మలయాళ బ్లాక్‌బస్టర్స్‌కు పనిచేసిన బాబ్లు అజు కెమెరామెన్‌గా, పవన్ సిఎచ్ సంగీత దర్శకుడిగా, కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. కంప్లీట్ లాఫ్ రైడ్‌గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని క్రేజీ అప్డేట్స్ త్వరలోనే రానున్నాయి.




# సినీ-చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE




Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 121 | గురువారం | 14-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



## సోషల్ మీడియాతో భారీ ఆదాయం

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటైన ఇన్‌స్టాగ్రామ్ ఇటీవల సబ్‌స్క్రిప్షన్స్ అనే కొత్త ఆప్షన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా వినియోగదారులు కొంత మొత్తాన్ని చెల్లించిన తర్వాత మాత్రమే ప్రత్యేక వీడియోలు, ఫోటోలు వంటి కంటెంట్‌ను చూడగలరు. దీంతో కొంతమంది సెలబ్రిటీలు తమ ప్రత్యేక కంటెంట్‌ను కేవలం సబ్‌స్క్రైబర్లకు మాత్రమే అందిస్తున్నారు. సెలబ్రిటీల కంటెంట్ కావడంతో అభిమానులు కూడా డబ్బులు చెల్లించి వాటిని వీక్షిస్తున్నారు.

ఇక కొంతకాలం క్రితం ప్రముఖ నటి, యాంకర్ విష్ణు ప్రియ తనకు సంబంధించిన బోల్డ్ కంటెంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేసి, అది కేవలం సబ్‌స్క్రైబర్లకు మాత్రమే కనిపించేలా చేసింది. దీంతో ఆమెపై పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. ఇప్పటికీ ఆమె ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అనేకమంది ఆమె అకౌంట్‌కు సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 9,339 మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు సమాచారం. దీంతో నెలకు దాదాపు రూ. 40 లక్షల వరకు ఆదాయం వస్తోందని టాక్ నడుస్తోంది. ఈ విధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకుని ఆమె భారీగా ఆదాయం సంపాదిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రజనీ-కమల్ మల్టీస్టారర్‌లో త్రిష



సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వీడియో ఇటీవల సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇద్దరు దిగ్గజాలు తమదైన స్టైల్, స్వాగ్‌తో కనిపించడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది.

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కూడా ఈ భారీ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. '96' తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో దూసుకుపోతున్న త్రిష ప్రస్తుతం వరుస భారీ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే రజనీ-కమల్ కాంబోపై ఉన్న క్రేజ్‌కు, ఇప్పుడు త్రిష పేరు కూడా జోడవడంతో హైప్ మరింత పెరిగింది. అయితే ఆమె ఏ హీరో సరసన నటిస్తారు? పాత్ర ఎలా ఉండబోతుంది? అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు. కానీ కథలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ఇక ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నాయని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## ఐశ్వర్య లుక్ స్నేహాకు శాపమా?



భారతీయ సినీ పరిశ్రమలో కొందరు నటీనటులు తమ నటనతో గుర్తింపు తెచ్చుకుంటే, మరికొందరు తమ రూపంతో రాత్రికి రాత్రే సెన్సేషన్ అవుతుంటారు. సరిగ్గా 2005లో 'లక్కీ: నో టైమ్ ఫర్ లవ్' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన స్నేహా ఉల్లాల్ విషయంలోనూ ఇదే జరిగింది. అచ్చం ఐశ్వర్య రాయ్‌లా ఉండటంతో దేశమంతా ఆమె వైపు చూసింది. అయితే, అదే పోలిక ఆమె సొంత గుర్తింపును దెబ్బతీస్తుందని అప్పట్లో స్నేహా చాలా భయపడింది. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఐశ్వర్య రాయ్‌ను కలిసినప్పుడు తను ఎంతలా టెన్షన్ పడిందో స్నేహా గుర్తు చేసుకుంది.

'నన్ను ఐశ్వర్య రాయ్‌తో పోల్చడం వల్ల ఆమె ఎక్కడ ఫీల్ అవుతుందో అని భయపడి.. ఆమెను కలిసినప్పుడు 'సారీ, నన్ను ద్వేషించకండి' అని కోరాను. కానీ ఐశ్వర్య చాలా హుందాగా నన్ను బాలీవుడ్ కుటుంబంలోకి ఆహ్వానించింది' అని స్నేహా నాటి జ్ఞాపకాలను పంచుకుంది. బాలీవుడ్‌లో పోలికల గోల ఎక్కువవడంతో టాలీవుడ్‌కు షిఫ్ట్ అయిన ఈ ముద్దుగుమ్మ, ఇక్కడ 'ఉల్లాసంగా ఉత్సాహంగా', బాలయ్య సరసన 'సింహా' వంటి బ్లాక్ బస్టర్ హిట్లతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది.

కానీ, కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు 'ఆటో ఇమ్యూన్ డిజార్డర్' అనే వ్యాధి ఆమెను సినిమాలకు దూరం చేసింది. తీవ్రమైన నీరసం వల్ల షూటింగ్‌లలో పాల్గొనడం కష్టమవ్వడంతో దాదాపు నాలుగేళ్ల పాటు విరామం తీసుకోవాల్సి వచ్చింది. సుదీర్ఘ విరామం తర్వాత 2020లో ఓటీటీలోకి అడుగుపెట్టిన స్నేహా, తాజాగా 2026లో తెలుగులో 'నీలకంఠ' అనే సినిమాతో మళ్లీ వెండితెరపై తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ప్రస్తుతం గ్లామర్ పాత్రల కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న కథలనే ఎంచుకుంటూ సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్లాన్ చేసుకుంటోంది.

## 'దృశ్యం 3' తెలుగు ట్రైలర్ వచ్చేసింది




మోహన్ లాల్, మీనా ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ దృశ్యం 3. ఇప్పటికే వచ్చిన దృశ్యం, దృశ్యం 2 రెండు సినిమాలు కూడా బంపర్ హిట్ కొట్టాయి. ఇక ఆ రెండు సినిమాలకు సీక్వెన్స్ గా ఇప్పుడు దృశ్యం 3 కూడా వస్తోంది. లేటెస్ట్ గా ఈ సినిమా తెలుగు ట్రైలర్ లాంచ్ చేశారు. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా, ఈ నెల 21వ తేదీన థియేటర్స్ లో రిలీజ్ కానుంది. ఇందులో భాగంగానే ప్రమోషన్స్ మొదలు పెట్టింది చిత్ర బృందం.

ఇటీవల మలయాళ ట్రైలర్ రిలీజ్ చేసిన చిత్ర బృందం... మంగళవారం తెలుగులో కూడా విడుదల చేసింది. ఈ ఫ్రాంచైజీ లో వచ్చిన తొలి రెండు సినిమాలను విక్టరీ వెంకటేష్ తెలుగులో రీమేక్ చేశాడు. కానీ ఈ సారి పార్ట్ 3 మాత్రం రీమేక్ చేయకపోవడంతో ఒరిజినల్ వెర్షన్ నే తెలుగులోకి డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ సినిమా రన్ టైం 2.39 గంటలుగా ఉంది. ఇక ఈ సినిమాను మలయాళం, తెలుగుతో పాటు తమిళం, కన్నడ భాషల్లో ఈ నెల 21వ తేదీన రిలీజ్ చేస్తున్నారు.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper



GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >



సంపుటి : 01 | సంచిక : 121 | గురువారం | 14-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


## ఆ బంధంపై ఆసక్తి పోతోంది

టాలీవుడ్ కుర్రకారు చిట్టి అని ప్రేమగా పిలుచుకునే ఆరడుగుల అందగత్తె ఫరియా అబ్దుల్లా, తన మొదటి సినిమా 'జాతిరత్నాలు'తోనే ఓ రేంజ్ పాపులారిటీ సొంతం చేసుకుంది. తన సహజ సిద్ధమైన నటన, చలాకీతనంతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం సందీప్ కిషన్ సరసన 'సిగ్మా' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. పెళ్లి అనే బంధం పట్ల యువత మారుతున్న తీరుపై ఫరియా తన ఆందోళనను వ్యక్తం చేసింది. "జీవితంలో ఒక తోడు ఉండటం, ఒక వ్యక్తి మనల్ని ప్రేమిస్తున్నారు అనే భావన మనసుకి ఎంతో అద్భుతంగా ఉంటుంది. పెళ్లి వల్ల ఒక మనిషి తనను తాను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుంది. కానీ, దురదృష్టవశాత్తూ ప్రస్తుత తరం పెళ్లిపై ఆసక్తిని కోల్పోతోంది.

రాబోయే కాలంలో ఈ బంధానికి అసలు అర్థమే మారిపోతుందేమో అనిపిస్తోంది" అని ఆమె తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. ఇక తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ.. పెళ్లి పట్ల తనకు సానుకూల దృక్పథమే ఉందని, అయితే ఇప్పటివరకు తన మనసుకి నచ్చిన సరైన వ్యక్తి దొరకలేదని వెల్లడించింది. అందుకే ప్రస్తుతానికి వివాహం గురించి ఆలోచించడం లేదని స్పష్టం చేసింది. ఒకవేళ సినిమాల్లోకి రాకపోయి ఉంటే ఏం చేసేవారన్న ప్రశ్నకు ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చింది. తనకు వంటలంటే ఇష్టమని, అందుకే ఏదైనా పెద్ద క్రూయిజ్ షిప్‌లో షెఫ్‌గా పనిచేసేదాన్నని లేదా ఈవెంట్ మేనేజర్‌గా స్థిరపడేదాన్నని తెలిపింది. ముక్కుసూటిగా మాట్లాడే ఈ 'జాతిరత్నం' వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.







## నన్ను లేడీ సూపర్ స్టార్ అనకండి

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలు దక్కక కొంత ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు సరికదా, టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ నుంచి కూడా భారీ ఆఫర్లు అమ్మడిని వరిస్తున్నాయి. ఈక్రమంలో.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీలీల తన కెరీర్, వైఫల్యాలు, తన వ్యక్తిగత ఇష్టాఇష్టాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తనను 'లేడీ సూపర్ స్టార్' అని పిలవడంపై శ్రీలీల స్పందిస్తూ, ఆ బిరుదును తాను అంగీకరించనని స్పష్టం చేసింది. "నా దృష్టిలో లేడీ సూపర్ స్టార్ అంటే కేవలం నయనతార గారే. ఆమె నాకు రోల్ మోడల్. నన్ను ఆ పేరుతో పిలవడం సరికాదు" అని చెప్పింది. ఇక తన సినీ ప్రయాణం వెనుక తన తల్లి ప్రోత్సాహం ఎంతో ఉందని, అసలు తాను వైద్య వృత్తిని ఎంచుకుని ప్రజలకు సేవ చేయాలనుకున్నానని, కానీ అనుకోకుండా నటిని అయ్యానని వెల్లడించింది.

వరుస పరాజయాల గురించి మాట్లాడుతూ.. "జీవితంలో జయాపజయాలు సహజం. నాకు అపజయం ఎదురైతే కేవలం ఒక గంట సేపు మాత్రమే ఏడ్చి బాధపడతాను. ఆ తర్వాత మళ్ళీ వెంటనే నా పనిలో నిమగ్నమైపోతాను" అని తన పాజిటివ్ దృక్పథాన్ని చాటి చెప్పింది. ప్రస్తుతం తాను హిందీ సినిమాల్లో కూడా నటిస్తున్నానని, సినిమాకు భాషా భేదం లేదని ఆమె అభిప్రాయపడింది. ఇక చెన్నై అంటే తనకు ఎంతో ఇష్టమని, అక్కడి యువత, దోస అంటే తనకు చాలా క్రేజ్ అని శ్రీలీల చెప్పుకొచ్చింది. నయనతార లాగే తాను కూడా చెన్నైలో పెళ్లి చేసుకుంటానా? అనేది ప్రస్తుతానికి తెలియదని నవ్వుతూ బదులిచ్చింది. తన వ్యక్తిగత భయాల గురించి చెబుతూ.. తనకు విమానం ల్యాండ్ అయ్యే సమయంలో చాలా భయంగా ఉంటుందని, క్షేమంగా కిందకు దిగిన తర్వాత పైలట్, సిబ్బందికి షేక్ హ్యాండ్ ఇచ్చి ధన్యవాదాలు చెప్పాలని తన తల్లి చెప్పిందని ఇప్పటికీ అదే పద్ధతిని పాటిస్తున్నట్లు మనసులోని మాటను పంచుకుంది. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## నేను మోడీకే సపోర్ట్ చేస్తా రేపిస్టులకు కాదు

జబర్దస్త్ యాంకర్ రష్మీ గౌతమ్ తనదైన శైలిలో యాంకరింగ్ చేస్తూ బుల్లితెరపై తిరుగులేని పాపులారిటీని సొంతం చేసుకుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా, సామాజిక అంశాలపై స్పందించే తీరులోనూ ఆమె ఎప్పుడూ ముందే ఉంటుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ నెట్టింట పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. తన రాజకీయ మద్దతుతో పాటు, తనపై వస్తున్న విమర్శలకు ఆమె ఈ పోస్ట్ ద్వారా గట్టి సమాధానం ఇచ్చారు.రష్మీ తన పోస్ట్‌లో చాలా స్పష్టంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నేను బీజేపీకి, నరేంద్ర మోదీ గారికి మద్దతు ఇస్తాను. కానీ, లైంగిక వేధింపులకు లేదా రేపిస్టులకు మాత్రం ఎప్పటికీ సపోర్ట్ చేయను" అని ఆమె కుండబద్దలు కొట్టారు. తనను బూతులతో దూషించే వారికి తాను ఎప్పుడూ రిప్లై ఇవ్వనని, అలాంటి వారిని అసలు పట్టించుకోనని ఆమె స్పష్టం చేశారు. చాలామంది సెలబ్రిటీలను ట్యాగ్ చేస్తూ ప్రతి సమస్యపై స్పందించాలని కోరుతుంటారని, అయితే కేవలం తాను పోస్ట్ చేయడం వల్ల ఏ మార్పు రాదని ఆమె అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా సామాజిక సమస్యలపై తన పరిధిని వివరిస్తూ.. "నేను కేవలం మనుషుల సమస్యల పట్ల సానుభూతి మాత్రమే చూపగలను. వాటిపై పోరాడే శక్తి నాకు లేదు. కానీ, గొంతులేని మూగజీవాల కోసం నేను నిరంతరం అండగా ఉంటాను. మానవ సంబంధిత సమస్యలను ప్రశ్నించడానికి సమాజంలో ఎంతోమంది ఉన్నారు. అందుకే నేను జంతువుల సంరక్షణకే నా ప్రాధాన్యత ఇస్తాను" అని రష్మీ పేర్కొన్నారు. తనను అనవసరంగా దూషిస్తూ మీ ఎనర్జీని వృధా చేయవద్దని, అదే ఎనర్జీని సరైన అధికారులను ట్యాగ్ చేసి న్యాయం కోరడానికి ఉపయోగించాలని ఆమె నెటిజన్లకు హితవు పలికారు. సెలబ్రిటీలకు ట్యాగ్ చేయడం ఒక ఫ్యాషన్‌గా మారిందని, కానీ దానివల్ల ప్రయోజనం ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు. రష్మీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. కొందరు ఆమె ముక్కుసూటితనాన్ని మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం ఆమె వైఖరిపై భిన్నంగా స్పందిస్తున్నారు. ఏది ఏమైనా, తన రాజకీయ, వ్యక్తిగత అభిప్రాయాలను ఇంత బహిరంగంగా వెల్లడించడం రష్మీ ధైర్యానికి నిదర్శనమని చెప్పాలి.

BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 121 | గురువారం | 14-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# వంద సినిమాలకు కథా మాటలు అందించడమే లక్ష్యంగా నా ప్రయాణం

## – రచయిత ప్రసాదుల మధు బాబుతో ప్రత్యేక ముఖాముఖి



**ప్రశ్న:** మీ సినీ ప్రయాణం ఎలా ప్రారంభమైంది?

**ప్రసాదుల మధు బాబు:** నేను విశాఖపట్నంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాను. చిన్నప్పటి నుంచే కథలు రాయడం అంటే చాలా ఇష్టం. మన చుట్టూ జరిగే సంఘటనలు, మనుషుల భావోద్వేగాలు, సమాజంలో కనిపించే నిజాలే నాకు కథలుగా మారాయి. ఎలాంటి స్టార్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా, కేవలం కథ మీద నమ్మకంతోనే సినీ రంగంలోకి వచ్చాను.

**ప్రశ్న:** మీకు సినిమా రంగంలో మొదటి అవకాశం ఎలా వచ్చింది?

**మధు బాబు:** నా రచనలను నమ్మి "త్రిముఖి" సినిమా ద్వారా నాకు తొలి అవకాశం ఇచ్చిన రెడ్డం యాద కుమార్ గారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఆ అవకాశం నా జీవితాన్ని మలిచింది. ఒక రచయితగా నాలోని ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

**ప్రశ్న:** మీ దృష్టిలో సినిమా అంటే ఏమిటి?

**మధు బాబు:** సినిమా కేవలం వినోదం మాత్రమే కాదు. అది మనిషిని ఆలోచింపజేసే శక్తివంతమైన మాధ్యమం. ప్రేక్షకుడు థియేటర్ నుంచి బయటకు వచ్చాక కూడా కథ అతనిలో ఉండాలి అనేది నా నమ్మకం. అందుకే నా రచనల్లో భావోద్వేగాలకు, సహజత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను.

**ప్రశ్న:** ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్టులకు పనిచేశారు?

**మధు బాబు:** ఇప్పటివరకు 16కి పైగా తెలుగు సినిమాలకు, 5 షార్ట్ ఫిల్మ్స్‌కు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్‌గా పనిచేశాను. ప్రతి ప్రాజెక్ట్ నాకు కొత్త అనుభవాన్ని ఇచ్చింది. విభిన్న జానర్లలో పని చేయడం వల్ల రచయితగా మరింత నేర్చుకునే అవకాశం దొరికింది.

**ప్రశ్న:** మీకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సినిమాలు ఏవి?

**మధు బాబు:** "H23", "కంచర్ల", "రాధికా రాంబాబు", "ప్రేమలో రెండోసారి", "గది" వంటి చిత్రాలు నా ప్రయాణంలో ముఖ్యమైన మైలురాళ్లు. ముఖ్యంగా "త్రిముఖి" సినిమాలో కథా నిర్మాణం, డైలాగ్‌లకు వచ్చిన స్పందన నాకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది.

**ప్రశ్న:** మీ రచనల్లో ప్రత్యేకత ఏమిటి?

**మధు బాబు:** నా కథల్లో ఓవర్ డ్రామా కంటే నిజమైన భావోద్వేగాలకు ఎక్కువ స్థానం ఉంటుంది. నేను హీరోల గురించే కాకుండా సాధారణ మనుషుల జీవితాల గురించి కూడా రాస్తాను. ప్రేక్షకుడు తన జీవితాన్ని కథలో చూసుకునేలా చేయడం నాకు ముఖ్యంగా అనిపిస్తుంది.

**ప్రశ్న:** ప్రస్తుతం ఎలాంటి కథలపై దృష్టి పెడుతున్నారు?

**మధు బాబు:** ఇప్పుడు కంటెంట్ ఆధారిత సినిమాలపై ఎక్కువగా దృష్టి పెడుతున్నాను. కొత్త దర్శకులు, నిర్మాతలతో కలిసి ప్రయోగాత్మక కథలు చేయాలని భావిస్తున్నాను. "కథే హీరో" అనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాను.

**ప్రశ్న:** సినీ రంగంలోకి రావాలనుకునే యువ రచయితలకు మీ సందేశం ఏమిటి?

**మధు బాబు:** పట్టుదల, ఓపిక, కథ మీద నమ్మకం ఉంటే ఎక్కడి నుంచైనా తెలుగు సినిమా రంగానికి చేరుకోవచ్చు. అవకాశాలు ఆలస్యంగా రావచ్చు కానీ మంచి కథ ఎప్పుడూ తన దారి తానే వెతుక్కుంటుంది. నా ప్రయాణం కూడా అదే విషయాన్ని నిరూపించింది.







